ప్రజాశక్తి
బుధవారం 6 ఆగస్టు 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





విద్యుత్ అమరుల త్యాగాలను వృథా కానివ్వం

• సబ్‌స్టేషన్లు, కార్యాలయాల వద్ద ధర్నాల్లో నేతలు • స్మార్ట్‌మీటర్లు, సర్దుబాటు ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసనలు

విద్యుత్ అమరవీరుల ప్రాణత్యాగాలను వృథా కానివ్వబోమని, వారి స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పలువురు నేతలు చెప్పారు. స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయవద్దని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు, కార్యాలయాలు, ప్రధాన సెంటర్ల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యాన ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి భారాలకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో నిరసనలు తెలిపారు. స్మార్ట్‌మీటర్లు, సర్దుబాటు ఛార్జీలతో ప్రజలపై పడే భారాలను వివరిస్తూ కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. కృష్ణాజిల్లాలో మచిలీపట్నం, పెడన, తాడిగడప మున్సిపల్ కార్యాలయం, కంకిపాడు, మోపిదేవి, మొవ్వ మండలం పెదపూడి-కూచిపూడి కూడలి, గన్నవరం మండలం గన్నవరం, ముస్తాబాద, బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్, ఉయ్యూరు, చల్లపల్లి, పమిడిముక్కల మండలం వీరంకిలాకు, ఉంగుటూరు మండలం వెల్దిపాడు, తేలప్రోలు, తరిగొప్పల, మానికొండ, ఉంగుటూరు, పామర్రు, కోడూరు, గుడివాడ, గుడివాడ రూరల్ మండలం మోటూరు, బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం, పెద్ద తుమ్మిడి ఆముదాలపల్లి, ములపర్రు నాగేశ్వరరావు పేట, పెందురు బంటుమిల్లి-1, 2 సచివాలయాలు, గూడూరుల్లో నిరసనలు తెలిపారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ వన్‌టౌన్, సింగ్‌నగర్, రాణిగారితోట, విజయవాడ రూరల్ మండలం నున్న, రామవరప్పాడు, ఇబ్రహీంపట్నం, తిరువూరు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట పట్టణం, ఆటోనగర్, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు, నందిగామ, మైలవరం మండలం పుల్లూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, రంగాపురం, ఎ. కొండూరు మండలం చీమలపాడు, కంభంపాడు, విస్సన్నపేట, వీరులపాడుల్లో ధర్నాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నేతలు మాట్లాడుతూ ఇప్పటికే రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం మోపిన టిడిపి కూటమి ప్రభుత్వం...మరో రూ.12,771 కోట్ల భారాలకు రంగం సిద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలో రెండు కోట్లకుపైగా అదానీ ప్రీ ఫెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ఎన్నడూ ఊహించని విధంగా భారాలు పడ్డాయని, దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు, రాష్ట్ర నాయకులు సిహెచ్.నర్సింగరావు, దోనేపూడి కాశీనాథ్, ఎం.హరిబాబు, సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావుతోపాటు వాపమక్ష, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. (పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



విజయవాడ సింగనగర్‌లో జరిగిన ధర్నాలో నేతలు బాబూరావు, శంకర్ తదితరులు; కళారూపాల ప్రదర్శన



తాడిగడపలో జరిగిన ధర్నాలో సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు తదితరులు



విజయవాడలో నిర్వహించిన భారీ ర్యాలీలో క్రైస్తవులు

నన్స్ అక్రమ అరెస్టుకు నిరసనగా
క్రైస్తవుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చత్తీస్‌ఘఢ్‌లో కేరళకు చెందిన ఇద్దరు నన్స్ (సిస్టర్స్)ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చస్ ఆధ్వర్యాన విజయవాడలో క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ బిషప్ అజరయ్య పాఠశాల వద్ద నుండి ప్రారంభమై ఎంజి రోడ్డు మీదుగా అంబేద్కర్ స్మృతి వనం వరకూ సాగింది. ఈసందర్భంగా విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచే క్రైస్తవ మిషనరీలు విద్య, (మిగతా 2లో)



శివారు భూములకూ సాగునీరు

• మంత్రి నిమ్మల • గుడ్లవల్లేరు లాకుల పరిశీలన

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : రాష్ట్రంలో శివారు భూములకూ సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో 1.60 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లాకులను ఆయన మంగళవారం పరిశీలించారు. స్థానిక పుల్లేటి కాల్వ నుంచి చీలే క్యాంప్‌బెల్, బంటుమిల్లి, పోల్‌రాజ్ కెనాల్‌కు చెందిన లాకులను పరిశీలించారు. అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ రైతులకు సాగునీటిని అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలవరం నిర్మాణంతోపాటు లెఫ్ట్ కెనాల్ పనులతో ఉత్తరాంధ్రకు నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. మరో పక్క రాయలసీమకు గుండెకాయ వంటి హంద్రీనీవా నుంచి ఇటీవల 3,800 క్యూసెక్కుల నీటిని సీఎం చంద్రబాబు విడుదల చేశారన్నారు. వెలుగొండ పనులను 2026 నాటికి పూర్తి చేసి నీటిని వదలనున్నట్లు (మిగతా 2లో)



గుడ్లవల్లేరు లాకులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల, చిత్రంలో ఎంఎల్‌ఎ రాము, కృష్ణ ప్రసాద్

చమురు ఖర్చు తడిసిమోపెడు!

• విఎంసిపై భారం నెలకు రూ.4 కోట్లు
• సన్నగిల్లుతున్న ఖజానాతో అభివృద్ధి పనులపై ప్రభావం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ రకాల వాహనాలకు వినియోగిస్తున్న ఆయిల్ ఖర్చు తడిచిమోపెడవుతోంది. వారానికి కోటి వరకు నెలకు రూ.4 కోట్ల వరకు ఆయిల్ బిల్లు అవుతుంది. రానురాను సన్నగిల్లిపోతున్న విఎంసి ఖజానాకు ఈ ఆయిల్ బిల్లు భరించే పరిస్థితి లేకుండా పోయింది. ముఖ్యంగా అధిక భాగం 180 కిలోమీటర్లు (రానుపోను) ఎక్కడో ఉన్న జిందాల్ కంపెనీకి విజయవాడ నుంచి చెత్త తీసుకెళ్లి డంప్ చేసి వచ్చే టెన్‌టైర్ల లారీలకు అధిక మొత్తంలో ఆయిల్ వినియోగం అవుతుంది. నగర అవసరాలకనుగుణంగా చెత్త డంపింగ్ కోసం సైంటిఫిక్ డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం, నగరపాలక సంస్థ ఆ దిశగా చర్యలు తీసుకోకుండా గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు దగ్గర నాయుడుపేట వద్ద చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న జిందాల్ కంపెనీకి విజయవాడ నగర పరిధిలో ఉత్పత్తి అవుతున్న సుమారు 600 టన్నుల చెత్తను రోజు వారీగా తరలించేటట్లు 2024లో అప్పటి ప్రభుత్వం జిందాల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. అప్పటి నుంచి నేటి వరకు కూడా విజయవాడ నుంచి జిందాల్ కంపెనీకి చెత్త తరలిస్తున్నారు. ఈ చెత్త తరలింపునకు నిత్యం ఎనిమిది టెన్‌టైర్ల బండ్లను ఉపయోగిస్తున్నారు. ఒక్కొక్క బండి రోజుకు ఐదు ట్రిప్‌లు చొప్పున ఎనిమిది బండ్లు మొత్తం 40 ట్రిప్‌లు వేస్తుంటాయి. సగటున నెలకు 1200 ట్రిప్‌లు వేస్తే 60 వేల లీటర్ల ఆయిల్ ఖర్చు అవుతుందని ఒక అంచనా. ఈ లెక్కన ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం రూ.60 లక్షల వరకు ఖర్చు అవుతుంది. అలాగే నగర వ్యాప్తంగా 64 డివిజన్లలో శానిటేషన్ పని కోసం టాక్టర్లు, బాబ్‌కాట్ ఇలా పలు రకాల 180 వాహనాలు వాడుతున్నారు. ఇవి కాక ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 60, అలాగే టౌన్‌ప్లానింగ్ విభాగం ఐదు, ఉద్యానవనం విభాగంనకు సంబంధించి 30, అధికారులు వినియోగించే 25 వరకు కార్లు వీటన్నింటికీ కలిపి వినియోగించే ఆయిల్ ఖర్చు వారానికి కోటి రూపాయల వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. చెత్త తరలింపునకు వినియోగిస్తున్న టెన్‌టైర్ల బండ్లకయ్యే ఆయిల్ ఖర్చు మరీ భారీగా ఉంది. ప్రభుత్వాలు, అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో పాటు బడా కంపెనీలకు దోచిపెట్టే చర్యల కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందని అధికారుల వద్ద నుంచి సమాచారం వినిపిస్తుంది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న 600 టన్నులకు పైగా చెత్తను విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ కంపెనీకి డంప్ చేసి రావాల్సి వస్తుండటంతో ఈ పనికి వినియోగించే టెన్‌టైర్ల హెవీ లారీలకు అత్యధికంగా ఆయిల్ ఖర్చు అవుతుందని రికార్డులు విధితం చేస్తున్నాయి. చెత్త దగ్గర నుంచి వాహనాలు, కార్మికులు అందరూ విఎంసికి చెందిన (మిగతా 2లో)





వరి నాట్లు వేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

శ్రామికుడు లక్ష్మీశ...!

స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్

వరి సాగుకు ఉపక్రమించిన రైతు పొలంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్వయంగా నాట్లు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు తామంతే వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు.



కలెక్టర్ లక్ష్మీశను కలిసిన మార్గదర్శులు

మార్గదర్శులుగా రోటరీ, స్పృహాప్తి

కలెక్టర్ లక్ష్మీశను కలిసిన ప్రతినిధులు

ప్రజాశక్తి - విజయవాడ : పి-4లో తామూ భాగస్వాములం అవుతామంటూ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ముందుకొచ్చారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు తమ ఆసక్తిని తెలియజేశారు. రోటరీ మిడ్‌టౌన్, స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి-4 విధానంలో బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు చాలామంది వ్యక్తులు, సంస్థలు ముందుకురావడం హర్షణీయమన్నారు. జిల్లాలో మొత్తం 86,398 బంగారు కుటుంబాలు ఉండగా, ఇప్పటికే 4,448 మంది మార్గదర్శులుగా నమోదై 35,357 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాల రూపంలో మార్గదర్శులు అండగా నిలుస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. రోటరీ మిడ్‌టౌన్ ప్రతినిధులు మాట్లాడుతూ ముందుగా వంద కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. తమ లక్ష్యం వెయ్యి కుటుంబాలని చెప్పారు. తాము కూడా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకుంటామని స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ వి.చంద్రశేఖర్, సెక్రటరీ పి.నాగవసంత్ కుమార్, స్పృహాప్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వి.భారతీదేవి, ట్రెజరర్ టి.మాధురి పాల్గొన్నారు.

పన్ను బకాయిల వసూలుకు ప్రత్యేక కమిటీ

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : ఖాళీ స్థలాల పన్ను బకాయి వసూలు చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఖాళీ స్థలాల పన్ను వసూలు చేయటం కోసం విజయవాడ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగంతో పాటు జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా సమన్వయం అవసరమని గుర్తించి ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశకు విఎంసి కమిషనర్ సూచించారు. దీంతో కలెక్టర్ అనుమతితో వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ కమిటీ ఏర్పాటైన తర్వాత మొదటి సమావేశం విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం మంగళవారం నిర్వహించారు. విఎంసి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల పన్నుల డిమాండ్ గత సంవత్సరం రూ.237 కోట్లు ఉండగా, వసూలు కేవలం రూ.19 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. బకాయిలు ఉన్న ఖాళీ స్థలాల పన్నులు విషయం యజమానులు తెలియకపోవటం వల్ల వసూలు చేయలేకపోతున్నారని, అందుకోసం ఈ ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. విఎంసి రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం నగర పరిధిలోని ఖాళీ స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు అందించిన వెంటనే స్థలం విక్రయాల డాక్యుమెంట్ ఆధారంగా, యజమానుల వివరాలు తెలుసుకోవడమే కాకుండా వారు ఆ డాక్యుమెంట్లో సమర్పించిన చిరునామా ఆధారంగా వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఖాళీ స్థలాల పన్ను బకాయల జాబితాను సర్కిల్, వార్డ్ సచివాలయాల వారీగా విభజించి ప్రతి ఖాళీ స్థలం యజమానిని గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



మన మిత్ర యాప్‌తో 200కుపైగా సేవలు

అవగాహనా ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : డిజిటల్ సేవలలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్)పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. 'ప్రజల చేతిలో ప్రభుత్వం'లో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్)పై సచివాలయ అధికారులు, సిబ్బందితో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ఎంజి రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ర్యాలీ కలెక్టరేట్ వరకూ సాగింది. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ నంబర్ 95523 00009పై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో విఎంసి అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

చమురు ఖర్చు తడిసిమోపెడు !

వారే. కానీ రోజువారీగా 600 టన్నుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ద్వారా లాభపడుతుంది మాత్రం జిందాల్ యాజమాన్యం. ఖర్చు ఒకరిది.. లాభం కార్పొరేట్ కంపెనీకి. ఎక్కడో ఉన్న జిందాల్ కంపెనీకి కాకుండా విజయవాడ పరిసర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుని సైంటిఫిక్ డంపింగ్ యార్డును ఏర్పాటు చేసినట్లయితే ఈ భారీ స్థాయి ఖర్చు తగ్గేదని కార్మికులతో పాటు అధికారులు సైతం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉత్పత్తి అవుతున్న చెత్తనంతటినీ సింగ్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాల ట్రాన్స్‌ఫర్‌స్టేషన్స్‌కు తరలించి, అక్కడి నుంచి జిందాల్ కంపెనీకి చెత్తను తరలిస్తుంటారు. ఈ ప్రక్రియలో వాహనాలకు ఆయిల్ వినియోగం పెరిగిపోయి విఎంసి ఖజానాపై భారం పడుతుంది. ఒక్క ఆయిల్ ఖర్చుకే నెలకు రూ. నాలుగైదు కోట్ల వరకు అవుతుంటే మిగిలిన వాటి నిర్వహణ ఖర్చుల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని అధికారులు వివరిస్తున్నారు. దీంతో సన్నగిల్లుతున్న ఖజానాతో విజయవాడలో అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది. జిందాల్‌కు చెత్త తరలింపుకు భారీ ఖర్చు అవుతుందని, నగర కమిషనర్, ఇతర అధికారులు ఇటీవల నగర పరిసర ప్రాంతాల్లో రెండు, మూడు చోట్ల స్థలాన్వేషణ చేసినట్లు తెలిసింది.

క్రైస్తవుల భారీ ర్యాలీ

వైద్య రంగాల్లో పేదలకు అనేక సేవలు అందిస్తున్నాయని చెప్పారు. అయితే దేశంలో రానురాను క్రైస్తవులపై మతోన్మాదులు దాడులు చేస్తూ హింసకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురు బాలికలకు ఉపాధి కల్పించటానికి ఆగ్రాకు ముగ్గురు బాలికలను తీసుకెళుతున్న ఇద్దరు నన్స్‌పై చత్తీస్‌ఘడ్ రైల్వేస్టేషన్లో మతోన్మాదులు దాడులు చేశారని, బాలికలను అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించారని ఆందోళన వ్యక్తంచేశారు. రోజురోజుకీ మతోన్మాద శక్తులు దేశంలో ఏదో ఒకచోట క్రైస్తవులపై దాడులు చేస్తున్నారని, చర్చిలను ధ్వంసం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. నన్స్ అక్రమ అరెస్టును దేశంలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. బేతేలు మినిస్ట్రీస్ ఛైర్మన్ రెవ.సళ్లూరి జయకుమార్ బాబు మాట్లాడుతూ నన్స్‌పై దాడులకు పాల్పడిన మతోన్మాదులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. క్రైస్తవ మిషనరీలు అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలు చేస్తున్నాయే తప్ప ఏనాడూ సమాజానికి వ్యతిరేకంగా వ్యవహరించలేదన్నారు. నన్స్‌కు బెయిల్ మంజూరైనా అక్రమ కేసులను ఉపసంహరించుకోలేదని అన్నారు. ఈర్యాలీలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రెవ. గేరా హనోక్, స్వర్ణదీపిక ఎడిటర్ బెల్లంకొండ శివాజీ రాజు, రెవ బేతపూడి రవికాంత్, సిస్టర్ సుపీరియర్ ర్యానెట్, సిస్టర్ జెస్సిక, సిస్టర్ ఫ్లవరమ్మ, సిస్టర్ నీతు, సిస్టర్ వినీల, కోరుకొండ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు

చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి సాగునీటిని అందించే శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆ ప్రాజెక్ట్‌కు ఇబ్బంది వస్తే గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో తిండి కూడా కరువవుతుందన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లతోపాటు ధవళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే రూ.700 కోట్ల ఓఅండ్ఎం నిధులను కేటాయించినట్లు తెలిపారు. కృష్ణా, గోదావరి డెల్టాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గుడ్లవల్లేరు పుల్లేటికి చెందిన లాకులు కూడా శిథిలావస్థకు చేరాయలని, వాటికి కూడా మరమ్మతులు చేయాల్సి ఉందని చెప్పారు. పులిచింతల, అన్నమయ్య గేట్ల మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో లక్షల క్యూసెక్కుల సాగునీరు సముద్రంలోకి పోతోందన్నారు. దీంతో కాల్వల శివారు ప్రాంతాలకు సరిగా సాగు, తాగునీరు అందడంలేదన్నారు. జలవనరుల శాఖలో రూ.18 వేల కోట్ల బిల్లుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో గుడివాడ, పెడన ఎంఎల్‌ఎలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, డిసి ఛైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యం, ఎంపిడిఒ ఎమ్‌డి.ఇమ్రాన్, తహశీల్దారు లోకరాజు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, ఈడె మోహన్, పాలేటి నాగాంజనేయులు, పేర్ని జగన్, పరసా పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

కమిషన్ సభ్యురాలు పద్మావతి



మాట్లాడుతున్న పద్మావతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిషేధం, పిల్లల కోసం ఉద్దేశించిన చట్టాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలను అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలన్నారు. సమాజ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు సైతం ఎప్పటికప్పుడూ బాలల రక్షణ కోసం కొత్త చట్టాలను రూపొందిస్తూ అమలు చేస్తున్నాయని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు తప్పనిసరిగా బయట ఫీజుల వివరాలు ప్రదర్శించాలని లేనిపక్షంలో నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వంద మీటర్ల సమీపంలో పొగాకు ఉత్పత్తులు, వైన్ షాపులు ఉంటే తప్పనిసరిగా మూసివేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఏఎస్పి వీవీ నాయుడు, డీఎస్పీ జి శ్రీనివాసరావు, డీఈఓ పీవీజే రామారావు, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జి రమేష్, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ రాణి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శర్మిష్ఠ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకు గాంధీ క్షేత్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి, ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ, మోపిదేవి సబ్ బ్రాంచీల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. 92 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు, ఎస్సైలు ప్రతాపరెడ్డి, చాణిక్య, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ నిడమనూరు దిలీప్‌కుమార్, అవనిగడ్డ తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు తదితరులు రక్తదానం చేసిన వారిలో ఉన్నారు. అవనిగడ్డ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్లు గుడివాక శేషుబాబు ఎర్రంశెట్టి సుబ్బారావు, నియోజకవర్గ యువ నేత మండలి వెంకట్రాం, సాయి సుప్రియ, సేలం అశ్వినికుమార్, రెడ్ క్రాస్ సొసైటీ



జిల్లా చైర్మన్ టిఎస్ఎస్ బాలాజీ సేవలందించారు. ఉచిత వైద్య శిబిరంలో 230 మందికి వైద్య పరీక్షలు గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ శిబిరాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్‌రామ్ పర్యవేక్షించారు.



రొయ్యల్లో వచ్చే వ్యాధులపై సర్వే

ప్రజాశక్తి-నందివాడ

మండలంలోని అన్ని ప్రాంతాల్లో రొయ్యలలో వచ్చే వ్యాధులపై సర్వే నిర్వహించారు. అరిపిరాల గ్రామంలో సేవ్ ఆక్వా ఫార్మ్స్ కుమార్ రాజు ఆక్వా చెరువుల వద్ద నేషనల్ సర్వేయిలన్స్ ప్రోగ్రాము ఫర్ ఆక్వాటిక్ అనిమాల్ డిసీజ్ కమిటీ సభ్యులు సందర్శించి వ్యాధులను గుర్తించడానికి పరీక్షల కోసం శాంపిల్ సేకరించారు. ఈ సందర్భంగా నందివాడ మత్స్యశాఖ అభివృద్ధి అధికారి యం.రవికుమార్ మాట్లాడుతూ రొయ్యలలో వచ్చే విబ్రియో వ్యాధులకు సంబంధించిన విషయాలపై రైతులకు తగు సూచనలు చేశారు. రైతుల వద్ద నుండి సమాచారం సేకరించి సంబంధిత కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరామ్, డి.వంశీ, ఎఫ్‌డిఓ దత్తాత్రేయ, సిహెచ్.ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎంపీపీ కోట విజయ రాధిక అన్నారు. మంగళవారం చల్లపల్లి ఒకటో వార్డు ఎస్సీ శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎంపీపీ విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.7.20 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.7.70 లక్షలతో ప్రహరీ, ముఖ ద్వారం, రెండు సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొడాలి మురళీ, వార్డు సభ్యురాలు కొడాలి రోహిణి తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల్లో మహిళల పాత్ర కీలకం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్థానిక సంస్థల పరిపాలనలో మహిళలు పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు.మార్పు ద్వారా విజేతలు 'మహిళా సాధికారిత స్వపరిపాలన సాధ్యం' అనే అంశంపై మూడు రోజుల పాటు జరగనున్న శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో ప్రారంభించారు. హారిక మాట్లాడుతూ మహిళలు సర్పంచులు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, జడ్‌పి చైర్ పర్సన్‌లుగా ఎంతో సమర్ధవంతంగా పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వీరికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయుట శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ కె.కన్నమ నాయుడు, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా.ఆర్.సి.ఆనంద్ కుమార్, కోడూరు ఎంపిడిఓ జి.సుధా ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు

ప్రజాశక్తి-గన్నవరం

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ సహకారం అందించేందుకు నగదు పురస్కారాలను అందజేస్తున్నట్టు హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి అన్నారు. ఆరుగొలను హైస్కూల్లో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూలు పూర్వ విద్యార్థి, లయన్ సీనియర్ నాయకుడు మేడికొండ బుచ్చి బాపయ్య సహకారంతో 6 నుంచి 10 తరగతుల వరకు ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు మంగళవారం నగదు పురస్కారాలను అందజేశారు. క్రీడలను ప్రోత్సహించేదుకు మేడికొండ బుచ్చి బాపయ్య రూ.5 వేలు, నందిగామ స్వామి రూ.5 వేలు హెచ్‌ఎం ద్వారా పీడీ సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తుమ్మలపల్లి దుర్గాప్రసాద్, కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి, గూడపాటి రత్నశేఖర్, నండూరి శర్మ పాల్గొన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు



మొవ్వలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు: పుట్టిన బిడ్డ కు ముర్రిపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడానికి దోహదపడతుందని ఇందుపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ శిరీష అన్నారు. మండలంలోని తరిగొప్పుల గ్రామంలో గన్నవరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధరరావు, ఎఎన్‌ఎం కన్నమ్మ, ఎంఎస్‌కె మంజుల తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం కూచిపూడి పంచాయతీ పరిధిలోని ఒకటవ నెంబరు కేంద్రం (అగ్రహారం)లో నాలుగు కేంద్రాల కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన ఇద్దరు చంటి పిల్లలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, రెండవ వార్డు పాలక మండలి సభ్యుడు కావూరి పూర్ణచంద్రశర్మ, కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి, కూచిపూడి రోటరీ ఉపాధ్యక్షులు కొండవీటి అమరబాలేశ్వరరావు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** తల్లిపాలు ఎంతో శ్రేష్టమని పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించాలని క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ మంజుల అన్నారు. చోరగుడి-2 అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రమ్యశ్రీ పెద్దలు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు గ్రామంలోని లాల్ బహుదూర్ వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ: మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత గణపతి లక్ష్మణరావు 10వ వర్థంతి కార్యక్రమాలను కుటుంబ సభ్యులు, గణపతి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కాకర్ల వీధిలో గణపతి సంతాప సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం గుడివాడ పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులకు రూ.36 వేల ప్రోత్సాహక నగదు, బహుమతులను అందజేసి, పట్టణంలోని వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే లక్ష్మీ రంగనాయకమ్మ, గణపతి మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, అడపా పండు, లోయ రాజేష్, దుబా రాజేష్, కుటుంబ సభ్యులు గణపతి విజయలక్ష్మి, మెంటు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉంగుటూరు సబ్ స్టేషన్ ఏరియాలో లంకపల్లి ఫీడర్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పొనుకుమాడు, గారపాడు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, లంకపల్లి, ఓడ్రంపాడు, ముక్కపాడు, ఎలుకపాడు గ్రామాలలో బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామనిగుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కరోరారు.

అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ అభివద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయ ప్రజావేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గుడివాడ అభివద్ధితో పాటుగా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి రామరాజు, డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రజలు పోస్టాఫీసులలో వినియోగించుకోవాలని గుడివాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివారావు పేర్కొన్నారు. మంగళవారం గుడివాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన చెక్కును అందజేశారు. కారపురెడ్డి చలపతిరావు రూ.436 ప్రిమియం చెల్లించి అనారోగ్యంతో మరణించగా నామిని అయిన సహోదరి జ్యోతుల సత్యవేణికి రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును అందజేసారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజనలో సంవత్సర ప్రిమియం రూ.436 చెల్లిస్తే 2 లక్షల భీమా ఏ మరణముకైనా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాంక్ మేనేజర్ గణేష్, ఐపివో విజయ్, పోస్ట్ మాస్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రీ గార్డ్స్ అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ -మన అందరి బాధ్యత అనే కార్యక్రమం ద్వారా సుమారు 17 వేల రూపాయలు విలువచేసే 15 మొక్కలకు సంరక్షణ కల్పించే విధంగా ట్రీ గార్డ్స్ మచిలీపట్నం టిడ్కో కాలనీ కార్యనిర్వాహక బృంద సభ్యులకు మంగళవారం అందజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వంద మొక్కలను మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం టిడ్కో కాలనీలో నాటారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకుమార్, ఉపాధ్యక్షులు ప్రసాద్, బ్లడ్ కమిటీ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

వాట్సప్ గవర్నెన్స్‌తో ప్రజలకు చేరువగా సేవలు

ప్రజాశక్తి - నందిగామ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం 'వాట్సప్ గవర్నెన్స్'. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, వినతులను సులభంగా అధికారులకు చేరవేయవచ్చు. వివిధ ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందొచ్చని నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం గాంధీ సెంటర్ నుంచి మెయిన్ బజార్ వరకు వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే 161 రకాల పౌర సేవలను పొందవచ్చునని తెలిపారు. ర్యాలీలో ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని, 'మన మిత్ర' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. వాట్సాప్ గవర్నెన్స్ కోసం కేటాయించిన అధికారిక నెంబర్ 9552300009 ద్వారా సేవలను ఎలా పొందాలో ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, మండల తహశీల్దార్ సురేష్, అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ప్రజల చేతుల్లో ప్రభుత్వమని ఆర్‌డిఒ కె.మాధురి అన్నారు. తిరువూరు పట్టణంలోని సుగాలి కాలనీలో వాట్సప్ గవర్నెన్స్‌పై ఆర్డీఓ నగర పంచాయతీ కమిషనర్ మనోజ, ఎమ్మార్వో ఉదయ భాస్కర్‌తో కలిసి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సప్ గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలతో ఏది కావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ హాయ్ అని పెడితే మీకు కావాల్సిన సర్టిఫికెట్లు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగకుండా క్షణాల్లో పనయ్యేలా పనులు జరుగుతాయని ఆర్డీఓ వివరించారు. **చందర్లపాడు :** మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం చందర్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సాప్ గవర్నెన్స్ సేవల గురించి ప్రజలకు తెలిసేలా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపిడిఒ, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి ఎం.సాయిరాం చందర్లపాడు, స్కూల్ హెడ్ మాస్టర్, సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


తిరువూరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌డిఒ మాధురి


నందిగామలో అవగాహనా ర్యాలీ చేస్తున్న నాయకులు

ఇనుప కరెంట్ స్తంభాలు తొలగించాలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ఇనుప కరెంట్ స్తంభాలు తొలగించి సిమెంట్ కరెంట్ స్తంభాలు వేయాలని బుడబుక్కల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దాసరి సత్యం డిమాండ్ చేశారు. నందిగామ కరెంట్ ఎఇ నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇనుప కరెంట్ స్తంభాలు తొలగించాలని పలు మార్లు అర్జీలు ఇచ్చిన బుట్టదాఖలు చేస్తున్నారని, స్మార్ట్ మీటర్లు బిగించే శ్రద్ధ సిమెంట్ కరెంట్ స్తంభాలు బిగించే దానిపై కూడా ఉండాలని కోరారు. ఇనుప కరెంట్ స్తంభాలు వల్ల కరెంట్ షాక్ కొడుతుందని, వర్షాలు వచ్చినప్పుడు పరిస్థితి దారుణంగా వుంటుందని తక్షణమే ఇనుప కరెంట్ స్తంభాలు తొలగించాలని డిమాండ్ చేశారు. గాంధీసెంటర్ నుండి రామన్నపేట వెళ్లే రహదారిలో కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంట్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, సెంటర్ లైటింగ్ వెలిగించాలని కోరారు.

విద్యుత్ అమరుల త్యాగాలను వృథా కానివ్వం

- విద్యుత్ సబ్‌స్టేషన్లు, కార్యాలయాల వద్ద ధర్నాల్లో నేతలు
- స్మార్ట్‌మీటర్లు, సర్దుబాటు ఛార్జీలకు వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా నిరసనలు

విద్యుత్ అమరవీరుల ప్రాణత్యాగాలను వృథా కానివ్వబోమని, వారి స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పలువురు నేతలు చెప్పారు. స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయవద్దని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు, కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యాన ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నేతలు మాట్లాడుతూ ఇప్పటికే రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం మోపిన టిడిపి కూటమి ప్రభుత్వం...మరో రూ.12,771 కోట్ల భారాలకు రంగం సిద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలో రెండు కోట్లకుపైగా అదానీ ప్రీ ఫెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ఎన్నడూ ఊహించని విధంగా భారాలు పడ్డాయని, దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాలపై సంతకాలు పెట్టిందని, వాటిని ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం.. నేడు వాటినే కొనసాగించడం ప్రజలను మోసగించడమే అవుతుందని అన్నారు. అదానీ, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లాంటి బడాకంపెనీలు ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ప్రజల ఆమోదం లేకుండా స్మార్ట్‌మీటర్లు పెట్టబోమని మంత్రి నమ్మపలుకుతున్నారని, ఇదంతా పచ్చి అబద్ధమని అన్నారు. ఇప్పటికే బలవంతంగానో, మోసపూరితంగానో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని చెప్పారు. ప్రీఫెయిడ్ పద్ధతిలో వసూలు చేసే స్మార్ట్‌మీటర్లు అవసరం లేదన్నారు.

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ స్మార్ట్‌మీటర్లు పెట్టొద్దని, సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయవద్దని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దుచేయాలని ఆందోళనకారులు నినదించారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పడుతున్న భారాలను కళారూపాల ద్వారా ప్రదర్శించారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఐ నాయకులు కెవి.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ మాట్లాడుతూ గంట గంటకు రేట్లు నిర్ణయించి, పగలొక రేటు, రాత్రొక రేటు నిర్ణయించే ఈ మీటర్లు ప్రమాదకరమన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని, స్మార్ట్ మీటర్లను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, చింతల శ్రీను, ధూన్నీ, సిపిఐ నాయకులు బుట్టి రాయప్ప, రమణ, మూలే సాంబశివరావు, ఎస్‌యుసిఐ కిషోర్, సిపిఐ ఎంఎల్ నాయకులు పద్మ తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** ప్రజావేదిక ఆధ్వర్యంలో మంగళవారం రాణిగారితోట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు జిల్లా నాయకులు, ఐఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాద్ మాట్లాడారు. ఐఎఫ్‌టియు నాయకులు పోలారీ మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లు, విద్యుత్ భారాలను ఉపసంహరించుకునేంత వరకు ప్రజలందరినీ కలుపుకొని రాజీలేని పోరాటం చేయాలని, అందుకు వామపక్ష శ్రేణులు, ప్రజాసంఘాలు, ట్రేడ్ యూనియన్లు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ నాయకులు పుప్పాల కృష్ణ, గురుమూర్తి, బి.రాజు, చిన్నారావు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** మండలంలోని నున్న సబ్ స్టేషన్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడారు. అనంతరం వినతి పత్రంతోపాటు సంతకాలు సేకరించిన పత్రాలను విద్యుత్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల, సిపిఎం నాయకులు ఎం.ఆంజనేయులు, జి.వి.రంగారెడ్డి, పాల్గొన్నారు. నున్న ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్త్ నిర్వహించారు. రామవరప్పాడులో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వెంకటేశ్వరరావు, ప్రజాసంఘాల, పార్టీ నాయకులు అప్పారావు, పి.వెంకటేశ్వరరావు, రమేష్, బివిఎస్‌కె నారాయణ తదితరులు పాల్గొన్నారు. సంతకాలు సేకరించిన పత్రాలను విద్యుత్ శాఖ అధికారులకు సమర్పించారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ప్రజ ఐక్యవేదిక సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల, సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర రావు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భాషా, సిఐటియు మండల ఉపాధ్యక్షురాలు కె.రాజేశ్వరి ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బేబీ, ఎపిఆర్‌పిఎ అసోసియేషన్ నాయకులు విటిపియస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ కె.నారాయణ ఎన్ బాబ్జి, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుశల్, తోపుడు బళ్ళు యూనియన్ నాయకులు నవీన్, గోపి పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ సెంటర్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్రప్ర సాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు పల్లెపాటి శ్రీనివాస రావు, సిపిఐ నాయకులు పట్టణ కార్యదర్శి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, సిపిఐ నాయకులు తూము కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ బాబు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు:** మండలంలోని సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించి ఎఇకి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు దారా నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శి యర్రబోలు రామారావు, కన్నెబోయిన శంకర్, తదితరులున్నారు. **జగ్గయ్యపేట :** మండలంలో చిల్లకల్లు, జగ్గయ్యపేట ఆటోనగర్, పట్టణంలోని విద్యుత్ కార్యాలయాల వద్ద మంగళవారం మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి, జగ్గయ్యపేట సిపిఐ ఏరియా కార్యదర్శి ఎ.శివాజీ, నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని నందిగామ విద్యుత్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, కె.గోపాల్, చుండూరు సుబ్బారావు, కౌలు రైతుల సంఘం నాయకులు చనుమోలు సైదులు, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** మైలవరం మండలం పుల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతు సంఘం మండలం అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు చిలుకూరు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక సిపిఎం కార్యాలయం నుండి విద్యుత్తు సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, కరెంటు ఛార్జీలు పెంచాలనుకున్న విధానాన్ని విరమించుకోవాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గంపలగూడెం ఆ శాఖ ఎఇ కొమ్ము వాసుకు అందజేశారు. సిపిఎం, సిపిఐ మద్ది రెడ్డి వెంకట రెడ్డి, షేక్ నాగుల మీర, నాయకులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** మండలంలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఎఇ జె.కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రంగాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.మాధవరెడ్డి, మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** ఎ. కొండూరు మండలం చీమలపాడు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, చీమలపాడు శాఖా కార్యదర్శి ఎస్.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.ఎ.కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ కార్యాలయం ముందు సిపిఎం, సిపిఐ కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏ ఈ పి. నాగరాజుకు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి జెడ్డీ వెంకటేశ్వర్రావు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్, సిపిఎం సీనియర్ నాయకులు చిర్రా కనకయ్య, సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం విస్సన్నపేట విద్యుత్ విజయభాస్కర్, సబ్ ఇంజనీర్ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, సిఐటియు నాయకులు ఆకుల శ్రీనివాసరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పులిబళ్ళ ఏడుకొండలు పాల్గొన్నారు. **వీరులపాడు;** వీరులపాడులోని సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, సీనియర్ నాయకులు కె.పిచ్చేశ్వర్‌రావు, వట్టికొండ పార్థసారథి, సిపిఐ నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.


నందిగామలో...


తిరువూరులో...



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న నర్సింగరావు



జగ్గయ్యపేటలో...

స్మార్ట్‌మీటర్లు, విద్యుత్ భారాలపై నిరసనలు

స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలని, విద్యుత్ అదనపు ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాజిల్లాలో విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. పలుచోట్ల నిరసనలు తెలిపారు. అనంతరం వినతిపత్రాలు అందజేశారు.


మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం కోనేరు సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ భారం ఉండదని ఎన్నికల హామీల్లో చెప్పిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వాగ్దానాన్ని విస్మరించిందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగల కొట్టండని లోకేష్, కూటమి నేతలు ప్రగల్బాలు పలికి నేడు స్మార్ట్ మీటర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యుత్ బిల్లులు కట్టలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, చిన్న, మధ్యతరగతి వ్యాపారులు, పరిశ్రమలు దెబ్బతింటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, కెవిపిఎస్ జిల్లా నాయకులు చీకటి రాజేష్, సిఐటియు నగర కన్వీనర్ చిరువోలు జయరావు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు చుక్కాకుల బుల్లెమ్మ, లింగం ఫిలిప్, టి.చంద్రపాల్, ఎండి యూనస్, కొడాలి సుజాత పాల్గొన్నారు. పెడన పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి సబ్ స్టేషన్ జేఈ పాండురంగారావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గౌరు రాజు, పంచల రామనరసింహారావు, పుట్ల రామలింగం, వాసా గంగాధర్‌రావు పాల్గొన్నారు. **కంకిపాడు:** తాడిగడప మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేవారు. అనంతరం అధికారుల్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో విధించిన ట్రూ ఆప్ ఛార్జీలు రద్దు చేయకుండానే స్మార్ట్ మీటర్లు రూపంలో కోట్లాది రూపాయల అదనపు భారం మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కే ఖాసిం, మోతుకూరి అరుణకుమార్, ప్రసన్న కుమారి పాల్గొన్నారు. కంకిపాడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో పంచకర్ల రంగారావు, పోతురాజు నాగేశ్వరరావు, బి.సాంబశివారెడ్డి పాల్గొన్నారు. **మోపిదేవి:** మండల కేంద్రమైన మోపిదేవి సెంటర్లో ధర్నా నిర్వహించారు.



మచిలీపట్నంలో...

అనంతరం మోపిదేవి విద్యుత్తు ఏఈ పాండురంగారావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, సిపిఐ నాయకులు బండి రామకృష్ణ, ఎం.సురేష్, ధోని, సహదేవుడు పాల్గొన్నారు. **మొవ్వ:** పెదపూడి-కూచిపూడి కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, చెరుకు శ్రీనివాసరావు, కొడాలి శ్రీనివాసరావు, మురహరిరెడ్డి, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, బొల్లా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **గన్నవరం:** ముస్తాబాద్ అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కళ్లం రాంబాబు, కైలే ఏసుదాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్‌లో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట సాంబశివరావు, శ్రీనివాసరావు, తాళం మధు పాల్గొన్నారు. గన్నవరం సచివాలయం-1లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఎం.ఆంజనేయులు, కట్టవరపు విజయరావు, నూతక్కి రామ్మోహనరావు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని, ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. ఉయ్యూరు ప్రధాన కూడలిలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ భారాలపై మరో ఉద్యమం తప్పదన్నారు.. అనంతరం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి రాజేష్, అన్నే సుబ్బారావు, పడాల లక్ష్మణరావు, కీర్తి, నాగమణి కలపాల రవి పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డాడ ప్రసాద్‌బాబు, హరదా రాజగోపాల్, గుత్తికొండ రామారావు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** వీరంకిలాకు సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోసూరు శివనాగేంద్ర, ఖాన్ తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** వెల్దిపాడు, తేలప్రోలు, తరిగొప్పల, మానికొండ, ఉంగుటూరు తదితర సచివాలయాల్లో వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పామర్రు ఏడిఈ కార్యాలయంలో జూనియర్ ఇంజనీర్ శేషగిరిరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓ.గంగాధర్ ప్రసాద్, వేము పెదబాబు, ఇంటి రాజు, నాగభూషణం పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆవుల బసవయ్య, పోలాబత్తిన మోహన్‌రావు, కోప్పనాతి తాతయ్య, పోలినాయుడు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక ఏలూరురోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి రెడ్డి, గూడపాటి ప్రకాష్‌బాబు, రజిని పాల్గొన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని మోటూరు గ్రామంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దివి వెంకటేశ్వర్లు, ఇమ్మడి అశోక్ కుమార్, ఉప్పాడ రాజా పాల్గొన్నారు. **బంటుమిల్లి:** మలపరాజు గూడెం, పెద్ద తుమ్మిడి ఆముదాలపల్లి, ములపర్రు నాగేశ్వరరావు పేట, పెందురు బంటుమిల్లి-1, 2 సచివాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజేటి శివ శ్రీనివాసరావు, పరుచూరి ధనశ్రీ, లంకదాసుల అజయ్‌గోష్, గౌరిశెట్టి నాగేశ్వరావు, కె.రవి పాల్గొన్నారు. **గూడూరు:** గూడూరులోని విద్యుత్ శాఖ ఏఈ ఎం.రాజేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.గోపాలకృష్ణ, మస్తాన్ బాషా పాల్గొన్నారు.


గుడివాడలో...



మొవ్వలో...


ఉయ్యూరులో...

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని గుడివాడ డిఎస్‌పి వి.ధీరజ్ వినిల్ అన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల నందు బీటెక్ విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను దగ్గరకు రానివ్వకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాల అన్నారు. ఎన్‌డిపియస్ చట్టం యొక్క ముఖ్య అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా, చేయడం నేరమని మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరస్థులకు ఆశ్రయం కల్పించిన వారు కూడా శిక్షర్హులు అవుతారని తెలిపారు. అదేవిధంగా చదువుల్లో విద్యార్థులు బాగా రాణించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు కాలేజీ యొక్క మౌలిక సదుపాయాలు, నియమ నిబంధనలు మొదలగు సమాచారాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి కరుణ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ పాల్గొన్నారు.



7న బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన జిల్లా స్థాయి షటిల్, బ్యాడ్మింటన్ పోటీలను గన్నవరం కెవిఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి కె.ఝూన్సీలక్ష్మి మంగళవారం తెలిపారు. ఆసక్తి కలిగిన 19 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలబాలికలు ఆధార్ కార్డు, పదవ తరగతి సర్టిఫికెట్‌తో హాజరుకావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు కిషోర్, ఫోన్ నెంబర్ 9885068099కు సంప్రదించాలని తెలిపారు.

వైద్యానికి సాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు గ్రామానికి చెందిన చింగలూరి హేమలతకు వైద్యం నిమిత్తం ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 30,336 రూపాయలు చెక్కును సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, సమితి గౌరవ సలహాదారులు ఎ.రాజశేఖర్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య ఫణింద్రకుమార్, వీరమాచినేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని చంద్రాల గ్రామ శివారు సింగలూరు గ్రామస్తులు సామాజికవేత్త డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ నేతృత్వంలో ఎమ్మెల్యే రాముకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము నీటి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోమాచర్ల రమణయ్య, వుద్దంటి నాగమల్లేశ్వరరావు, తుమ్మలచెర్ల లక్ష్మణరావు, కోట పైడిశ్వర్రావు పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం: వీరపనేనిగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ మాట్లాడుతూ వరి పంట ఇన్సూరెన్స్ చేయించుకోవడానికి గడువు ఈనెల 15 వరకు ఉందని,బ్యాంకులలో పంట రుణం తీసుకోకుండా ఉన్న రైతులు కూడా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరభద్రరావు, సంధ్య పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో హుండీ దొంగలు

ప్రజాశక్తి-మొవ్వ: పెదపూడిలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో హుండి పగలగొట్టి దొంగతనం చేసిన కేసులో పెడన బ్రహ్మపురం గ్రామానికి చెందిన ముగ్గురు బాలురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు కూచిపూడి ఎస్సై కేఎన్ విశ్వనాథ్ మంగళవారం తెలిపారు. బాలురు గతంలో దేవాలయాలలో దొంగతనాలతో పాటు కోళ్లను సైతం దొంగిలించినట్లు విచారణలో తేలిందన్నారు. పెదపూడిలోని శ్రీ సంపత్ గణపతి దేవాలయంలో కూడా ఇటీవల జరిగిన దొంగతనంలో కూడా వీరి పాత్ర ఉందని తెలిపారు.

రావెళ్ల ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి-చల్లపల్లి: పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా ఉంటుందని చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆముదార్లంక గ్రామానికి చెందిన పేద విద్యార్థి వేములపల్లి వంశీ విద్యాభ్యాసం కోసం రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ అందించిన రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని తల్లి నాగమల్లేశ్వరికి దిలీప్‌కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, షేక్ నబీఘోరీ, జన్ను నాంచారయ్య, బోలెం సాయిబాబు, పఠాన్ జిలాని పాల్గొన్నారు.

పిఎసిఎస్‌కు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఆప్కాబ్ 62వ వార్షికోత్సవం సందర్భంగా 2024- 25 ఫైనాన్షియల్ ఇయర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు మండల పరిధిలోని మంగళాపురం పిఎసిఎస్‌కు దక్కింది. మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెనాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, సిఇఓ ఎ.శ్యామ్‌మనోహర్ అవార్డు అందజేశారు.

యూరియా కొరత లేదు : ఎడిఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ: వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో యూరియా కొరత లేదని ఏడిఏ జెఎస్ జయప్రద తెలిపారు. మంగళవారం అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ఆరు మండలాల్లో సాగు విస్తరణ 33,434 హెక్టార్లని, ఇందులో ఇప్పటివరకు 9137 హెక్టార్లో వరి నాట్లు వేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వరి నాట్లు వేసిన విస్తీర్ణానికి యూరియా 2056 మెట్రిక్ టన్నుల అవసరముందని ఇందుకు పిఎసిఎస్ఎల్ నందు 1058 మెట్రిక్ టన్నుల యూరియా ఉండగా ప్రైవేటు డీలర్ల వద్ద 2678 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు. మొత్తం కలిపి 3736 మెట్రిక్ టన్నులు యూరియా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఇప్పటివరకు వచ్చిందని, ప్రస్తుతం యూరియా నిల్వలు 1322 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విజయవాడ ఎ.బి విజ్ఞాన్ కేంద్రంలో జరిగిన ఆప్కాబ్ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కమిషనర్ ఎ.బాబు, 13 జిల్లాల డిసిసిబి చైర్మన్లతో కలిసి మాజీ మంత్రి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023-24, 2024-25 సంవత్సరాలకు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును నెట్టెం రఘురామ్, సిఇఓ శ్యామ్ మనోహర్ మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన సిబ్బందిని సన్మానించారు.

ప్రమాదకర గుంతలు పూడ్చివేత



ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచి ప్రోలులో ప్రమాదకరంగా మారిన గుంతలను మంగళవారం పూడ్చివేశారు. మెయిన్ రోడ్‌లో డౌన్ సెంటర్ వద్ద ఉన్న గుంతల వల్ల వాహనదారులు చాలా ఇబ్బం దులకు గురవుతున్నారు. విషయాన్ని మండల టిడిపి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య దృష్టికి తీసుకువెళ్లగా చొరవ తీసుకొని ఆ గుంతలను పూడ్చించారు. ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంఎల్ఎ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కృష్ణాజిల్లా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఎంజీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మాదాల శ్రీనివాసు, అపిరాన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీనివాస్, అనిత, ఎం.డీ. అపిరాన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగుళూరు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, సైబర్ దంత వైద్యశాల ప్రతినిధి డాక్టర్ పి శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు అధ్యక్షతన బాబు షురిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్పీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు మోసలి కన్నీళ్లు కక్కి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు వెన్నుపోటు పొడిచిరన్నారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన క్యూఆర్ కోడ్ ద్వారా మన కుటుంబానికి ఎంత సంక్షేమం చేకూర్చలేదో నాయకులను నిలదీసి అడగాలని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక నాండేటి వారి వీధి పక్కన చొప్పర రాము ఇంటి వద్దకు రూ.7 లక్షలతో సిసి రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు విస్సన్నపేట సర్పంచ్ సాయపాటి నాగమల్లీశ్వరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ నిధులతో విస్సన్నపేట పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పంచాయతీలోని సి.సి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట మండల పార్టీ వైసీపీ అధ్యక్షులు ఒలేటి దుర్గారావు, విసన్నపేట వైసీపీ పట్టణ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు పాల్గొన్నారు.

మునేరు ఆనకట్ట, కాల్వల మరమ్మతులకు నిధులు మంజూరు చేయండి

సిఎంకు ఎంఎల్ఎ తాతయ్య వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మునేరు నది పాత ఆనకట్ట, మునేరు, కాచవరం కాల్వల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎంఎల్ఎ చంద్రబాబు నాయుడిని కోరారు. ఈ మేరకు మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలపై చర్చించారు. 2023-24 వరుసగా వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న మునేరు నది పాత ఆనకట్ట, మునేరు కాలువలు, కాచవరం కాలువ మరమ్మతుల విషయం సిఎం దృష్టికి తీసుకెళ్లారు. వరదల ప్రభావంతో సాగునీటి సరఫరా నిలిచిపోవడంతో వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయని తెలిపారు. ఎఫ్‌డిఆర్ కింద మునేరు, కాచవరం కాల్వల మరమ్మతుల కోసం రూ.3.30 కోట్లు మంజూరు చేయాలని, మునేరు పాత ఆనకట్టు తక్షణ మరమ్మత్తుల కోసం రూ.19.09 కోట్లు మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ 2025-26లో పంటలకు సాగునీరందించేందుకు మునేరు నదిలో తాత్కాలికంగా రింగ్ బండ్లు నిర్మించేందుకు రూ.71.25 లక్షలు నిధులు విడుదల చేయాలని, ఆర్థిక శాఖకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వత్సవాయి మండలంలోని పోలంపల్లి వద్ద ఉన్న 1894లో నిర్మితమైన మునేరు ఆనకట్టు కింద, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని సుమారు 25 గ్రామాలకు చెందిన 36 వేలు ఎకరాల ఆయకట్టు సాగునీటిపై ఆధారపడినది. వరదల కారణంగా పలు చోట్ల గండ్లు ఏర్పడి, కాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పటికే డిపార్ట్‌మెంట్ అధికారులు అంచనాలు సిద్ధం చేసి, సంబంధిత శాఖలకు నివేదికలు పంపారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఖరీఫ్ పంటలకు సాగునీరు అందకుండా, వేలాది మంది రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన దశల్లో ఆర్థిక శాఖతో సమన్వయం చేసి, తక్షణ నిధుల మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంఎల్ఎ వెంట టిడి జనార్దన్, పొన్నం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయండి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆశా వర్కర్స్ యూనియన్ 6వ జిల్లా మహాసభలు మైలవరంలో జరగనున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ఆశ వర్కర్లు 20 సంవత్సరాలుగా పట్టణ, గ్రామీణ నివాస ప్రాంతాల్లోని పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్యపరమైన సేవలందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, మట్టి ఖర్చులు, రికార్డులు, సాధారణ సెలవులు, మెటర్నిటీ లీవులు పనిచేయని ఫోన్లు, సిమ్ములు వంటి సమస్యలపై మహాసభలో చర్చించి తగు కర్తవ్యాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం అర్బన్ రూరల్ పిహెచ్‌సి మహాసభలు జరిపి నూతన కమిటీలు ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం అర్బన్ పిహెచ్‌సి అధ్యక్షురాలు ఎం.సులోచన, కార్యదర్శి వై.వనజ, కోశాధికారి సునీత ఇబ్రహీంపట్నం రూరల్ పిహెచ్‌సి.అధ్యక్షురాలు ఆర్.నాగమణి, కార్యదర్శి ఆర్.అంజలి, కోశాధికారి సరిత పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి



ప్రజాశక్తి - జి.కొండూరు : మండలంలోని కందులపాడు అడ్డ రోడ్డు వద్ద ఉన్న వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని మాజీ జనసేన నాయకులు పులిపాక ప్రకాష్ డిమాండ్ చేశారు. విజయవాడ నుండి వెలగలేరు కందులపాడు ఎక్స్ రోడ్డు నుండి జి.కొండూరు వైపు వెళ్లే మార్గంలో ఉన్న వంతెనతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆయన మంగళవారం వంతెన వద్దకు చేరుకున్నారు. గత ప్రభుత్వంలోనూ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారని ఇప్పుడు కూడా ఆయనే ఉన్నా వంతెన నిర్మాణ సమస్య మాత్రం అలాగే ఉందని అన్నారు. అభివృద్ధి మంత్రంతో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే వసంత నియోజక వర్గంలో ఉన్న గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వారి బాధలు పట్టవని ఎద్దేవా చేశారు. ఇదే రోడ్డుపై స్కూల్ బస్సులు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని ఎక్కువగా వరద వస్తే రాకపోకలు కూడా నిలిచిపోతాయన్నారు. స్థానిక నాయకులు కూడా కలగజేసుకొని వెంటనే వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - మైలవరం : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ఆ శాఖ నాయకులు డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా మంగళవారం తహశీల్దార్ అబ్దుల్ దర్యాకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చండీ నాగ ప్రసాద్, కౌన్సిల్ రాష్ట్ర మాజీ సభ్యులు మన్నె శ్రీనివాసరావు, పాత్రికేయులు జబ్బార్, సాంబశివరావు, వెంకట్రావు, మురళీ, కృష్ణ ప్రసాద్, వైడిపి.రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కానిస్టేబుళ్లకు సత్కారం

విజయవాడ : పోలీసు కానిస్టేబుల్స్‌గా ఎంపికైన హోంగార్డులను మొమెంటోతో సత్కరించి నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అభినందనలు తెలిపారు. మూడు రోజుల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాల్లో విజయవాడలో హోంగార్డులుగా పనిచేస్తూ కానిస్టేబుల్స్‌గా సెలెక్ట్ అయిన 21 మంది హోంగార్డులకు అభినందనలు తెలిపారు. అడ్మిన్ డి.సి.పి కె.జి.వి.సరిత, హోంగార్డు ఆర్.ఐ సుధాకర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. తొలిప్రయత్నంలోనే సివిల్ కానిస్టేబుల్స్‌గా సెలెక్ట్ అయిన హోంగార్డు చిట్టిబాబు ఇద్దరి కుమార్తెలు రత్నశ్రీ, జయశ్రీని సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు డిసిపి కె.జి.వి.సరిత పోలీసు అధికారులు సత్కరించారు. హోంగార్డు అస్లామ్ బేగ్ యొక్క కుమారుడు మొగల్ అబ్దుల్ అలీం బేగ్ కూడా తొలి ప్రయత్నంలోనే 126 మార్కులతో మరో హోంగార్డు రాఘవులు కుమారుడు పూర్ణ నాగార్జున 141 మార్కులతో సివిల్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయ్యినారు. వీరిని నగర పోలీసు కమిషనర్ అభినందించారు. గవర్నర్ పేటలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను మంగళవారం సన్మానించారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి అభ్యర్థులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

వత్సవాయి : కానిస్టేబుల్‌గా ఎంపికైన పొన్నవరం గ్రామ అభ్యర్థి గొర్రెపాటి రంజిత్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అభినందించారు. పెనుగంచిప్రోలు మండలం, పొన్నవరం గ్రామానికి చెందిన స్పోర్ట్స్ కోటాలో గొర్రెపాటి రంజిత్ కానిస్టేబుల్ ఉద్యోగం ఫలితాలలోసాధించిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి రంజిత్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



రీ సర్వే పూర్తి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన రీసర్వేలో భాగంగా డి.యల్.ఆర్.పూర్తి అయిన సందర్భంగా సదరు విషయం రైతులకు తెలిపేందుకు మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ముచ్చనపల్లి రెవెన్యూ గ్రామ సచివాలయం వద్ద ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆంధ్రప్రదేశ్ సర్వే, సరిహద్దుల చట్టం 1923 సెక్షన్ 13 ప్రకారం ముచ్చనపల్లిలో భూముల రీ సర్వే పూర్తయిందని తెలిపారు. నోటీసు బోర్డులో ప్రచురించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవళ్ళ జమలయ్య, అట్లూరి శ్రీనివాసరావు, నాయకులు బెల్లంకొండ రాజా, నాదెండ్ల చెన్నకేశవరవు (కేసిబాబు), రైతులు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, సీనియర్ సహాయకులు రవికాంత్, విఆర్ఓలు విజయకుమార్, రాజేష్ గ్రామ సర్వేయర్స్ వేణు, హరి విఆర్ఎలు పాల్గొన్నారు.

రిక్షా నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరానికి చెందిన రిక్షా నాగేశ్వరరావు సోమవారం రాత్రి మృతిచెందడంతో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోయసుధ నివాళు లర్పించారు. మైలవరంలో అందరికీ సుపరిచితమైన రిక్షా నాగేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతుండగా నాగేశ్వరరావుకు మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆహారం అందజేస్తూ వచ్చారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని కోయసుధతో పాటు పలువురు సభ్యులు సందర్శించి నివాళులర్పించారు.

విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులు సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు అధ్యయన సామాగ్రి (ఎన్ఎంఎంఎస్) పుస్తకాలు అందజేశారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాత శాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ సౌజన్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె.బాబా సాహెబ్ విద్యార్థులకు పుస్తకాలు మంగళవారం అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఆర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పది పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విషయమై రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుందర్రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బూరుగు జమలయ్య, మండల శాఖ అధ్యక్షుడు ఎన్.నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఏ.వి.నరసింహారావు ఉపాధ్యాయులను అభినందించారు.

నూతన న్యాయ చట్టాలపై పోలీసులకు అవగాహన



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో ప్రతి పోలీస్ సిబ్బంది నూతన న్యాయ చట్టాలు దర్యాప్తు విధానాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ఉన్న పోలీస్ సిబ్బందికి నూతన చట్టాలపై జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని స్పందన సమావేశ హాలులో మూడు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో పోలీసు అధికారులకు నూతనంగా అమలులోకి వచ్చిన చట్టాలు, మరియు వాటిని అమలు చేసే విధానం గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అలాగే నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాలలోని సెక్షన్ల ప్రకారం ముఖ్యమైన కేసులలో దర్యాప్తు ఎలా జరిపించాలో, ఆధారాలను ఎలా సేకరించాలో, సాంకేతిక పరంగా విచారణను ఎలా మెరుగుపరచాలో వంటి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ క్రైం దర్యాప్తు, న్యాయపరమైన విధానాలు వంటి కీలక అంశాలు కూడా తెలియజేయడం జరిగిందన్నారు.ఈ విధమైన శిక్షణా కార్యక్రమాలు పోలీసు వ్యవస్థలో నైపుణ్యాలను పెంపొందించడంలో, న్యాయ పరిరక్షణను మెరుగుపరచడంలో మరియు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిడి ఎస్పి శ్రీనివాసరావు , సిఐ రఘు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో విభాగాన్ని ఎస్పి సందర్శించి విభాగపు పని తీరును సమీక్షించారు. సెక్షన్ల వారీగా నిర్వహిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విభాగాలను సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు డేటాను అప్డేట్ చేస్తూ ఉండాలని తెలిపారు. నేర గమనాన్ని అంచనా వేసే విషయంలో డీసీఆర్‌బీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.కేసుల విషయంలో శీఘ్ర సమాచారం అందించే విధంగా పని చేయాలని, డేటా ఏకీకృతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ప్రభుత్వ ఉద్యోగుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' అని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి రాము, తోట వరప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఉద్యోగులతో టీ త్రాగుతూ చర్చించడం జరిగిందన్నారు. మూడు నెలల కాలంలో వారానికి ఒక సమస్యను లేవనెత్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరావు, కోశాధికారి బి సురేష్ నాయక్, ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్ రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌లు రామారావు, ఎం డి సలీం, పవన్ కుమార్, ఎస్ ఏ ఎస్ హుస్సేన్, కే లోకేష్, కే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా వాట్సాప్ ద్వారా పబ్లిక్ సర్వీసెస్‌లను ఈ ఏడాది జనవరిలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. తొలుత 161 పబ్లిక్ సర్వీసులతో ప్రారంభమై ఇప్పుడు 200 పబ్లిక్ సర్వీసులతో అతి తక్కువ కాలంలో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , చెక్క ఏడుకొండలు, బొమ్మిడి పెద ఏడుకొండలు పాల్గొన్నారు.

వాహనదారుల భద్రతకు చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: రోడ్డు భద్రత లో భాగంగా రహదారులపై ప్రమాదాలను నివారించేందుకు "గో స్లో" వంటి హెచ్చరిక సైన్ బోర్డులు కలిగిన ప్లాస్టిక్ డ్రమ్ము లను మంగళవారం మండల కేంద్రమైన గుట్లవల్లేరు చెరువు సెంటర్లో ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఆదేశాల మేరకు ఈ చర్యల ద్వారా వాహనదారులు వేగం నియంత్రణ మరియు జాగ్రత్తగా నడపడంతోపాటు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి ధీరజ్, రూరల్ సిఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయండి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అవకాశాలను అందిపుచ్చుకుని బందరును అభివృద్ధి, ఉద్యోగ ఉపాధికి కేంద్రంగా మారుస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న జెకెఎస్‌హెచ్ సంస్థ ప్రతినిధులు, పోలెండ్ దేశానికి చెందిన పెట్టుబడిదారులు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం పోర్టు సమీపంలో భూములను పరిశీలించారు. పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని వివరించారు. పోర్టు సమీపంలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుతో మెరుగైన రవాణా సాధ్యం అవుతుందన్నారు. ప్లాంట్ ఏర్పాటు విషయంలో ఇతర ప్రాంతాల కంటే మచిలీపట్నం పోర్టు సమీప ప్రాంతాల అనుకూలతలను పెట్టుబడిదారులకు మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.



గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌పై మాట్లాడుతున్న మంత్రి కొల్లు

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం మాదల వారి గూడెం శివారు చనుపల్లి వారి గూడెం గ్రామంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు నిధులతో సిమెంట్ రోడ్డు మంగళవారం ప్రారంభించారు. రోడ్డు అంచనా 16 లక్షల రూపాయలు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

డ్రైవర్ల నుంచి దరఖాసులు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తి గల డ్రైవర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రైవర్లు హెవీ వెహికల్ లైసెన్స్ పొందిన తరువాత కనీసం 18 నెలలు భారీ వాహనాలు నడుపుటలో అనుభవం కలిగిన వారు డిపో మేనేజర్ అవనిగడ్డ వారి కార్యాలయం నందు సంప్రదించవలసిందిగా తెలిపారు. ఎంపికైన వారికి వైద్య పరీక్షల శిక్షణ అనంతరం ఆర్టీసీ బస్సులకు డ్యూటీలు కేటాయిస్తారని ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

ఆరోగ్య అవగాహనా ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశక్తి-గన్నవరం: మనిషి పుట్టుక ఎలా జరుగుతుంది.. ఎముకల గూడు ఏ విధంగా ఉంటుంది.. గుండె ఏ విధంగా పనిచేస్తుంది.. అని వివరాలను కళ్లకు కట్టినట్లుగా ఎగ్జిబిట్ చేశారు మెడికల్ కళాశాలలోని విద్యార్థులు. చూసిన ప్రతి ఒక్క విద్యార్థిలో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తున్నారు. ఇదీ మండలంలోని చిన అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల, డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాలలో జరుగుతున్న ఆరోగ్య అవగాహన ప్రదర్శనలో కనిపిస్తున్న దృశ్యం. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తోంది. మంగళవారం సుమారు రెండు వేల మంది విద్యార్థులు కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల నుంచి వచ్చి ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈఎన్‌టి హెచ్‌వోడీ డాక్టర్





సతీష్‌చంద్ర ముక్కు దిబ్బడ, తలనొప్పి, సైనసైనటిస్ గురించి వివరించారు. డీజీ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు వైద్యం, వైద్య పరికరాలపై అవగాహన కల్పించేందుకే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ అద్భుతంగా ఉన్నాయన్నారు. దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ రామోజీరావు మాట్లాడుతూ దంత సమస్యల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సిద్ధార్థ అకాడమి 50ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన రావటం సంతోషంగా ఉందన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ భీమేశ్వర్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఎరువుల కొరత... రైతుల వెత!

ప్రజాశక్తి-గన్నవరం: యూరియాతో పాటు మిగిలిన కాంప్లెక్స్ ఎరువుల కొరతతో గన్నవరం నియోజకవర్గంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు. సాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఇబ్బంది పడుతున్న రైతులను ఎరువుల కొరత వేధిస్తోంది. కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఎరువుల కంపెనీల నుంచి వచ్చిన యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులను గుడివాడలోని గోడౌన్లలో దింపి, అక్కడ నుంచి ఆర్ఎస్ కె లకు, డీలర్లు, రిటైల్ వ్యాపారులకు అందజేస్తారు. ముందస్తుగా ఆర్ఎస్కేలకు మార్కెడ్ ద్వారా ఎరువులను డిమాండ్‌కు అనుగుణంగా పంపాలి. అయితే తగిన స్థాయిలో ఎరువులు రావడం లేదని అంటున్నారు. రైతులు పీఏసీఎస్ వద్దకు వెళితే యూరియా, ఇతర ఎరువులు స్టాక్ వస్తేనే ఇస్తాం సమాధానం వస్తోంది. 45 కిలోల బ్యాగ్ మాత్రమే ఇచ్చి సరిపెడుతున్నారు. అది కూడా కొంతమందికే ఇచ్చి స్టాక్ అయిపోయిందని అంటున్నారు. రిటైల్ వ్యాపారుల వద్దకు వెళితే మా వద్ద స్టాక్ లేదని, అధికధర ఇస్తామంటే తెలిసినవారి వద్ద ఉందని, కావాలంటే ఫోన్ చేసి చెబుతా మని, అక్కడకు వెళ్లాలని బాహాటంగానే చెబుతున్నారు. నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఎరువులు ఎంతమేర వచ్చాయనే విషయంపై సరైన సమాచారం వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించడంలేదనే వాదన ఉంది. 45 కిలోల యూరియా బస్తాను రూ.266.50లకు విక్రయించాలి. హోల్ సేల్ డీలర్లు, డీలర్లు ఎరువులను దాచేసి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే విమర్శ ఉంది. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్లో 45 కిలోల యూరియా బస్తాను రూ.350 నుంచి రూ.450లకు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఇందుకు రవాణా చార్జీలు అధనం, ఈ చార్జీలు పెట్టుకోవడానికి ఇబ్బందిలేదని, అసలు ధరకన్నా అధిక ధరను నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారట. వ్యాపారుల వద్ద అధిక ధరకు యూరియాను కొనుగోలు చేయలేక రైతులు గ్రామాల్లోని ఆర్ఎస్ కే, పీఏసీఎస్ వద్దకు వెళితే ఎరువుల కోసం ఇండెంట్ పెట్టామని, త్వరలో స్టాక్ వస్తుందని, కబురు చేసినపుడు రావాలని చెప్పి రైతులను వెనక్కు పంపేస్తున్నారు. దీంతో వ్యాపారులు నిర్ణయించిన ధరకే యూరియాను రైతులు కొనాల్సి వస్తోంది. గన్నవరం నియోజకవర్గంలోని 4 మండలాల్లో సుమారు 60 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. వరి ప్రారంభంలో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల అవసరం. వాటికోసం రైతులు ఎదురుచూడాల్సి వచ్చింది. అయితే ఎక్కువ వ్యవసాయం కౌలు రైతులే చేస్తుండడంతో వారు వేదన చెందుతున్నారు.

ఎరువుల దుకాణ యజమానులకు, వ్యవసాయశాఖ అధికారులకు ఉన్న అనుబంధం కారణంగా యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులను కృత్రిమ కొరత సృష్టించినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శ లేకపోలేదు. ఇప్పటివరకు 38వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయి. కాలువ శివారు ప్రాంతాల్లో ఇంకా వరి నాట్లు వేస్తూనే ఉన్నారు. మొదటి, రెండో కోటాల్లో కాంప్లెక్స్ ఎరువులైన డీఏ పీ, 28-28, 14-36, 10-26 వంటి రకాలను చల్లుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులతో పాటు ఎకరానికి కనీసంగా 25కిలోల యూరియాను కలిపి చల్లాల్సిందే. ఈసారి కాంప్లెక్స్ ఎరువులు అవసరమవుతుందని అంచనాగా ఉంది. ఈ సీజన్లో నియోజకవర్గంలో 4 వేల టన్నుల డీలర్లకు, ఆర్ఎస్కేలకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులను పంపారు. ఇవి ఎటువైపునకు తరలిపోయాయో తెలియనిస్థితి అని అంటున్నారు. ప్రస్తుతం రైతులు ఎరువులు అధికంగా వినియోగించేకాలం కావడంతో ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించి వ్యాపారులు సొమ్ము చేసుకుం టున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే అధికారులు ఒక్కో మండలానికి 100 టన్నుల నుంచి 200 టన్నుల వరకు యూరియా కావాలని ఇండెంట్ పెట్టామని చెప్తున్నారు. అది కూడా రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రంగంలోకి దిగి విరుగుల కొరతను తీర్చడానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎరువులు అందించాలి

ఎస్.సాంబశివరావు, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి

గన్నవరం నియోజకవర్గంలో ఎరువుల కొరతను తగ్గించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పారు. ఆచరణలో ఎరువులు రావడం లేదు. రైతుల బాధ వర్ణతీతంగా ఉంది. నాట్లు వేసిన తర్వాత కాంప్లెక్స్ ఎరువులు, యూరియా వెయ్యకపోతే పంట ఎదుగుదల దెబ్బతింటుంది. కాబట్టి రైతుల అవసరాలను పరిగణలోకి తీసుకొని పూర్తిస్థాయిలో ఎరువులను రప్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి. ప్రైవేటు గోదాముల్లోనూ తనిఖీలు చేసి ఎక్కడైనా ఎరువుల బ్లాక్ చేస్తే వాటిని బయటకు తీయాలి.

ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గుంటుపల్లి రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి, రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలుంటాయని, ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సిసిఆర్‌సి కార్డులు, పంట రుణాలు, ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతుకు వెన్ను దన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎరువుల పంపిణీ సరిగ్గా జరగడం లేదని ఓ రైతు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎక్కడా ఎరువుల కొరత లేదని బయోమెట్రిక్ ఆధారిత ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుముందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని, సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బిపిటి 5204, ఎంటియు 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని, కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం వరికి మాత్రమే పరిమితం కాకుండా ఉద్యాన పంటల సాగు దిశగా కూడా ముందుకు సాగాలని సూచన చేశారు. పండ్ల, పూల తోటల సాగు చేపట్టి అధిక ఆదాయం పొందొచ్చని వివరించారు. పొలం గట్లపైనా మునగ వంటి పంటలు పండించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్ విజయకుమారి, ఎడి శ్రీనివాసరావు, టెక్ ఏవో వాసుదేవ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, పిఎసిఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్థానిక ప్రగతి శీల రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని అడ్డుకుంటున్న అధికారులు

చందాపురంలో అక్రమ నిర్మాణాలు అడ్డగింత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు చందాపురంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని దేవస్థానం ఛైర్మన్, ఈవో హైకోర్టు ను ఆశ్రయించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న తహశీల్దార్ సురేష్ బాబు వాటిని నిలిపివేయించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మికులను పెంచి పని ఒత్తిడి తగ్గించాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రోజురోజుకు పెరుగుతున్న నగర విస్తీర్ణం, చెత్త సేకరణ అధికంగా ఉంటుంది కానీ పారిశుధ్య కార్మికుల సంఖ్య పెరగటం లేదని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా అన్నారు. మంగళవారం ఉదయం 44వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రిటైర్మెంట్ అయిన వారి సంఖ్య, చనిపోయిన వారి సంఖ్య, అనారోగ్య కారణాలవల్ల హాజరు కాలేని వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితి కార్మికులకు ఆదనంగా సుమారు 1500 మంది వరకు పెంచాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, గౌరవ అధ్యక్షులు జక్కీ జేమ్స్, కోశాధికారి నాగేశ్వరరావుపాల్గొన్నారు.

రీసైక్లింగ్ ఉత్పత్తుల పరిశీలన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెరకలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో రైస్ (రీసైకిల్ ఇనోవేటివ్ సస్టైన్ ఎంపవర్ సిస్టం) సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సంస్థ యశస్విని చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. రైస్ సంస్థ ఆధ్వర్యంలో టెక్స్టైల్ వేస్ట్‌ను రీసైకి ల్ చేసి, వివిధ రకాల హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను తయారు చేస్తూ, మహిళలకు ఆర్థిక స్వావలంబన అందిస్తోందన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలోని పట్టణంలోని 1వ సెక్టార్, 1వ సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిల్లకల్లు ప్రాజెక్టు అధికారి సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు పిల్లలకు ఇవ్వకపోతే వచ్చే వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆలేటి జ్యోతి, రాణి, దీవెనమ్మ, పాల్గొన్నారు.
పెనుగంచిప్రోలు : ఐసిడిఎస్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో 11 అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో ఒకటి నుండి 11 అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

ఎపిలో క్రీడల అభివృద్ధికి చర్యలు : శాప్ ఛైర్మన్



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నిర్దిష్టమైన ప్రణాళికలతో రాష్ట్రంలో క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తీర్మానించారు. ఐజిఎంసి స్టేడియంలోని శాప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో శాప్ ఛైర్మన్ అధ్యక్షతన మంగళవారం శాప్ బోర్డు సభ్యులతో 85వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, శాప్ ఎమ్‌డి అజయ్ జైన్ ఐఎఎస్‌తో పాటు బోర్డు సభ్యులు పాల్గొని క్రీడాభివృద్ధిలో భాగంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. బోర్డు మీటింగ్‌లో తీర్మానించిన అంశాలు, కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని డీఎస్ఏలకు క్రీడాసామగ్రిని పంపిణీ చేసేందుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. శాప్ డిపార్టుమెంట్‌లో లీగల్ అడ్వయిజరీతో పాటు స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. ఏపీలో విడతల వారీగా క్రీడా అకాడమీల ఏర్పాటుకు ప్రతిపాదించి నట్లు శాప్ ఛైర్మన్ వివరించారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని జిల్లాస్థాయి, జోనల్, రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు బోర్డు సభ్యులు ఆమోదించారు. అలాగే పిఠాపురం, గోపాలపురం, కురుపాం, రాయచోటి, పాయకరావుపేట, కావలి, కొండేపి, తాడిపత్రి, కడపలో ప్రాంతాల్లో క్రీడావికాస కేంద్రాల నిర్మాణానికి, డోన్‌లో కేవీకే కాంపౌండ్ వాల్ నిర్మాణం, నరసన్నపేటలో సింథటిక్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణాల మంజూరుకు ఆమోదించినట్లు శాప్ ఛైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, శాప్ ఏఓ ఆర్.వెంకట పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కళాశాల వార్షికోత్సవం



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శ్రీ చైతన్య (రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్, సత్యనారాయణ పురం) కళాశాల వార్షికోత్సవం కానూరు 'మన కల్యాణ మండపం' లో మంగళవారం ఘనంగా జరిగింది. శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యనిర్వాహక ఎజిఎం మద్దినేని మురళీ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన నీట్‌లో ఉత్తీర్ణులైన మెడికల్, ఇంజినీరింగ్ సీట్లు పొందిన విద్యార్థులకు, వివిధ స్పోర్ట్స్‌లో పతకాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ హరిబాబు మెడికోలను ఇంజనీరింగ్ విద్యార్థులను అభినందించారు. అనంతరం, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. శ్రీ చైతన్య తన విద్యా విజయాలను కొనసాగిస్తూ, మరెన్నో మైలు రాళ్లను నెలకొల్పుతుందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యనిర్వాహక మురళీ కష్ణ అన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ హరిబాబు, ఎజిఎం రంగారావు, ఈశ్వరి నిలయం జోన్ డీన్ బిఎస్ఆర్, ఏజిఏం డివిఆర్, ఇంద్ర టవర్స్ డీన్ రవీంద్ర, గాయత్రీ నిలయం డీన్ రమా శ్రీనివాస్, ఏజిఏం రామకృష్ణ పర్యవేక్షించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్, సత్యనారాయణ పురం ప్రిన్సిపల్స్ ఇతర విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

బంకు యజమానికి జరిమానా

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట శ్రీరామ్ థియేటర్ దగ్గర ఉన్న పెట్రోల్ బంకును ఆకస్మిక తనిఖీలో తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి మంగళవారం స్థానిక సాయిరాం ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ చేశారు. పెట్రోల్ కోసం వచ్చిన వినియోగదారులతో సదరు తనిఖీలో డీలర్ అయిన దణ్ణపనేని దీపు మాటతీరు సరిగా లేకపోవటం, బంకులో మొక్కలు లేకపోవటం, బాత్రూమ్‌లకు తాళాలు వేయటం పెట్రోలు కోసం వచ్చిన వాహనదారులకు మౌలిక వసతులు కల్పించపోవటం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా



వ్యవహరించటం, సిబ్బందికి బంక్ నిర్వహణ తెలియక పోవటం, వాహనదారులు కనీసం రూ.55 పైన ఆయిల్ కొట్టించాలని బోర్డులు పెట్టడం వంటి అంశాలపై జరిమానా విధించబోతున్నట్లు నివేదిక ఉన్నత అధికారులకు పంపినట్లు తెలిపారు. ఈ బంకు యజమాని చాలా సందర్భాల్లో వాహన దారులతో దురుసుగా వ్యవహరిం చటం తెలిసిందే, ఇలాంటి వారిపై అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ కె.లక్ష్మీకళ్యాణి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న అచ్చెన్నాయుడు దంపతులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బెజవాడ కనకదుర్గమ్మను రాష్ట్ర వ్యవసాయ, సహకార, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి కింజారపు అచ్చెనాయుడు సతీసమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన అచ్చెన్నాయుడు దంపతులకు దేవస్థానం ఈవో శీనా నాయక్, దేవస్థానం పండితులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



ఉప్పులూరు పిహెచ్‌సిలో కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాం

విజయవాడ : డాన్‌బాస్కో నవ జీవన్ బాల భవన్ సంస్థ వారు ఆషా వర్కర్స్‌కి కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌ని ఉద్దేశించి నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎమ్‌డి వసంత కుమారి మాట్లాడుతూ సమాజంలో అందరు కలిసి పని చేయాలని చెప్పారు. పిల్లలు చదువు మానేసి వ్యసనాలకు బానిసలవుతున్నారని అన్నారు. పిల్లల కోసం అందరం కలిసి పని చేస్తే పిల్లలకు మంచి భవిష్యత్తుని ఇవ్వగలమన్నారు. ఇందులో భాగంగా ఇన్చార్జి సారమ్మ. కంకిపాడు టీచర్స్ పి.మేరీ, ఎం.పెద్దింట్లమ్మ, ఆషా వర్కర్స్ పాల్గొన్నారు.